# ఆకాశవాణి విజయవాడ కేంద్రం

## ప్రాంతీయ వార్తా విభాగం

## ప్రాంతీయ వార్తలు

**తేది : 19-02-2026** **సమయం : 1.20 గంటలు**

# ముఖ్యాంశాలు

1. ప్రపంచంలోనే అతిపెద్ద టెక్నాలజీ ప్రతిభా వనరుల కేంద్రంగా భారత్ మారిందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పేర్కొన్నారు.

2. జాతీయ రహదారి - 216 పై వశిష్ట నర్సాపురం సమీపంలో వారధి పనులు త్వరలోనే ప్రారంభమవుతాయని కేంద్రమంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మ తెలిపారు.

3. చేనేత వస్త్రాలు తెలుగు సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా ఉన్నాయని శాసనసభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు అన్నారు.

4. ఉప్పాడ తీర ప్రాంత మత్స్యకారల సర్వతోముఖాభివృద్ధే లక్ష్యంగా సమగ్ర ప్రణాళికను రూపొందించినట్లు ఉప ముఖ్యమంత్రి కే. పవన్ కళ్యాణ్ చెప్పారు.

5. త్వరలో మరో డీఎస్సీని ప్రకటిస్తామని విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ వెల్లడించారు.

=========================

ప్రపంచంలోనే అతిపెద్ద టెక్నాలజీ ప్రతిభా వనరుల కేంద్రంగా భారత్ మారిందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పేర్కొన్నారు. న్యూఢిల్లీలోని భారత్ మండపంలో ఇండియా ఏఐ ఇంపాక్ట్ సదస్సు - 2026ను ప్రధానమంత్రి ఈరోజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నూతన సాంకేతిక ఆవిష్కరణలకు ఈ సమావేశం గొప్ప అవకాశమని చెప్పారు. భారత్ కొత్త సాంకేతికతలను అభివృద్ధి చేయడమే కాకుండా వాటిని వేగంగా స్వీకరించే దేశంగా నిలుస్తోందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తెలియజేస్తూ..

వాయిస్...30 సెకన్లు

-------------------------

జాతీయ రహదారి - 216 పై వశిష్ట నర్సాపురం సమీపంలో వారధి పనులు త్వరలోనే ప్రారంభమవుతాయని కేంద్ర ఉక్కు భారీ పరిశ్రమల శాఖ సహాయమంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మ తెలిపారు. పశ్చిమగోదావరి జిల్లా భీమవరంలో ఆయన నిన్న పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. మొత్తం 22.17 కిలోమీటర్ల పొడవున్న బైపాస్ రోడ్డులో ఇప్పటికే 96 శాతం భూసేకరణ పూర్తయిందని కేంద్రమంత్రి పేర్కొంటూ..

వాయిస్.. 25 సెకన్లు

---------------------------

చేనేత వస్త్రాలు తెలుగు సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా ఉన్నాయని శాసనసభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు అన్నారు. చేనేత వస్త్రాల అమ్మకాలను ప్రోత్సహించేందుకు రాష్ట్ర శాసనసభ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక చేనేత స్టాల్స్ ను ఉప సభాపతి రఘురామకృష్ణం రాజుతో కలిసి ఆయన ఈరోజు ప్రారంభించారు. ఈ సందర్భంగా శాసనసభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ.. ఈ స్టాల్స్ ఐదు రోజుల పాటు శాసన ప్రాంగణంలో అందుబాటులో ఉంటాయని తెలిపారు. మంత్రులు, అసెంబ్లీ సభ్యులు, ఉద్యోగులు అంతా ఈ చేనేత వస్త్రాలను కొనుగోలు చేసి చేనేత కార్మికులను ప్రోత్సహించాలని ఆయన కోరారు.

---------------------------

ఉప్పాడ తీర ప్రాంత మత్స్యకారుల సర్వతోముఖాభివృద్ధే లక్ష్యంగా సమగ్ర ప్రణాళికను రూపొందించినట్లు ఉప ముఖ్యమంత్రి కే. పవన్ కళ్యాణ్ ఒక ప్రకటనలో తెలిపారు. గత సంవత్సరం అక్టోబర్ 9వ తేదీన కాకినాడ కలెక్టరేట్ లో మత్స్యకారులు ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చిన సమస్యలకు పరిష్కార మార్గాలు అన్వేషించినట్లు ఆయన చెప్పారు. తీర ప్రాంత కాలుష్య నివారణ, కోత నివారణ, మత్స్య సంపద వృద్ధి, అధునాతన పద్ధతులలో వేట, మార్కెటింగ్ సదుపాయాలు, ప్రకృతి వైపరీత్యాల నుంచి రక్షణ, మత్స్యకారులు జీవితాలకు భద్రత, భరోసా కల్పించేందుకు అవసరమైన ప్రతి అంశాన్ని పరిగణనలోకి తీసుకుని ఈ ప్రణాళికలో పొందుపరిచినట్లు ఆయన వివరించారు.

---------------------------

త్వరలో మరో డీఎస్సీని ప్రకటిస్తామని విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ తెలిపారు. ఈరోజు జరుగుతున్న శాసనసభ సమావేశాల్లో పలువురు శాసనసభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రి సమాధానం ఇచ్చారు. సమగ్ర శిక్ష అభియాన్ సిబ్బంది జీతాల పెంపు, కర్నూల్ జిల్లాలో మరిన్నీ సీజనల్ హాస్టళ్ల ఏర్పాటుపై నారా లోకేశ్ సమాధానమిస్తూ..

వాయిస్.. 25 సెకన్లు

---------------------------

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన ఈ నెల 24వ తేదీన మంత్రివర్గ సమావేశం జరగనుందని అధికార వర్గాలు తెలిపాయి. ఇందులో చర్చించాల్సిన ప్రతిపాదనలను సాధారణ పరిపాలన శాఖలో అందించాలని అన్ని శాఖల ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు, ముఖ్య కార్యదర్శులు, కార్యదర్శులకు సూచిస్తూ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శీ కె. విజయానంద్ నిన్న ఉత్తర్వులు జారీ చేశారు.

---------------------------

ప్రధానమంత్రి నరేంద్రమోదీ తన మనసులోని భావాలను ఆకాశవాణి ద్వారా దేశ ప్రజలతో పంచుకునే “మన్ కీ బాత్” మనసులోని మాట కార్యక్రమం 131వ సంచిక ఈనెల 22వ తేదీ ఆదివారం ప్రసారమవుతుంది. “మన్ కీ బాత్” కార్యక్రమానికి ప్రజలు తమ సూచనలు అందించాలని ప్రధానమంత్రి కోరారు. ప్రజలు తమ స్వర సందేశాలను 1800 11 7800 నెంబర్‌కు రేపు సాయంకాలం వరకు పంపవచ్చు.

---------------------------

భారత చరిత్రలో ధైర్యం, దేశభక్తి, పరిపాలనా దక్షతకు చిరస్థాయిగా నిలిచిన మరాఠా సామ్రాజ్య స్థాపకుడు ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి ఈరోజు. ఆయన 1630 ఫిబ్రవరి 19వ తేదీన మహారాష్ట్రలోని శివనేరి కోటలో జన్మించారు. బాల్యం నుంచే స్వరాజ్య స్వప్నంతో ఎదిగిన శివాజీ, ప్రజల రక్షణే పరమావధిగా భావించి విదేశీ పాలనకు ఎదురొడ్డి నిలిచారు. కోటల నిర్మాణం, నౌకాదళ బలోపేతం, చాకచక్యమైన యుద్ధ వ్యూహాలతో స్వతంత్ర రాజ్యానికి బలమైన పునాది వేశారు. రైతులు, మహిళలు, సాధారణ ప్రజల భద్రతకు పెద్దపీట వేసిన పాలకుడిగా ప్రజల మనసులు గెలుచుకున్నారు. 1680 ఏప్రిల్ 3వ తేదీన మహారాష్ట్రలోని రాయగఢ్ కోటలో ఆయన తుది శ్వాస విడిచారు.

-------------------------

ఐసీసీ టీ20 ప్రపంచకప్ లో భాగంగా ఈరోజు గ్రూప్ సిలో కోల్ కతాలోని ఈడెన్ గార్డెన్స్ లో దక్షిణాఫ్రికా, ఇటలీ జట్లు, గ్రూప్ డిలో చెన్నైలోని ఎంఎ చిదంబరం స్టేడియంలో ఆఫ్ఘనిస్థాన్, కెనడా జట్లు తలపడనున్నాయి. గ్రూప్ సిలో శ్రీలంకలోని కొలంబో ఆర్.ప్రేమదాస స్టేడియంలో శ్రీలంక, జింబాబ్వే జట్ల మధ్య మ్యాచ్ జరగనుంది.

-------------------------

కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ ఈరోజు విశాఖపట్నంలో పర్యటిస్తున్నారు. భారత నౌకాదళం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అంతర్జాతీయ నౌకాదళ విన్యాసాల కార్యక్రమం "మిలాన్--2026" ప్రారంభోత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం రక్షణ మంత్రి నౌకాదళ ఉన్నతాధికారులతో సమావేశమై కార్యక్రమాల నిర్వహణపై సమీక్ష నిర్వహిస్తున్నారు.

=====================